


శనివారం 13 డిసెంబర్ 2025 | పేజీలు : 10

## పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి: ఎంపీడీఓ



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం లోని 21 గ్రామ పంచాయతీల ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగ, ఉపాధ్యా యులు తప్పకుండా పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలని ఎంపీడీఓ శారద సూచించారు. ఈనెల 13, 14,15 తేదీల్లో రైతు వేదికలో ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. విధుల్లో ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ ప్రక్రియను ఎంఈఓ నాగారం శ్రీనివాస్, సూపరిం టెండెంట్ శ్రీనివాస్ పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు.

సిర్గాపూర్ డిసెంబర్ 12(ప్రజాజ్యోతి):

## పోలింగ్‌కు 44 గంటల ముందు 'సైలెన్స్ పీరియడ్' అమలు

## అన్ని ప్రచార కార్యక్రమాలపై నిషేధం



2లో



2లో

## రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో

## నూరు శాతం ఓటింగ్లో ప్రజలు పాల్గొనాలి

## జిల్లాలో రెండవ విడత ఎన్నికల ఏర్పాట్ల వివరాలు

సంగారెడ్డి , డిసెంబర్, 13 ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- జిల్లాలో రెండో విడత అందోల్, చౌటకూర్, ఝరాసంగం, కోహిర్, మొగుడంపల్లి, ముని పల్లి, పుల్కల్, రాయికోడ్, వట్పల్లి, జహీరాబాద్ మండలాల లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు.

పోలింగ్ తేదీ : 14.12.2025
సమయం : ఉదయం 7.00 గంటల నుండిమధ్యాహ్నం 1.00 గంటవరకు
ఎన్నికలు జరుగు మండలాలు. : 10
గ్రామపంచాయతీలు : 243
సర్పంచ్ స్థానాలు. : 243
ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ స్థానాలు : 14
ఎన్నికలు జరుగనున్న సర్పంచ్ స్థానాలు. : 229
పోటీలో ఉన్న అభ్యర్థులు : 649
మొత్తం వార్డ్ స్థానాలు : 2164
నామినేషన్లు దాఖలు కాని వార్డుస్థానాలు. : 01
ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డు స్థానాలు. : 222
ఎన్నికలు జరుగనున్న వార్డు స్థానాలు. : 1941
పోటీలో అభ్యర్థులు : 4526
ఓటర్లు మొత్తం : 2,99,746
పురుషులు : 1,47,985
మహిళలు : 1,51,757
ఇతరులు : 04
జోన్లు. : 46
రూట్లు : 56
డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, మైక్రోఅబ్జర్వర్లు. : 10
వెబ్ క్యాస్టింగ్ పోలింగ్ కేంద్రాలు : 436
ఓట్ల లెక్కింపు : 14.12.2025 మధ్యాహ్నం 2 గం. నుంచి ప్రారంభం.

# పోలింగ్‌కు 44 గంటల ముందు 'సైలెన్స్ పీరియడ్' అమలు



## అన్ని ప్రచార కార్యక్రమాలపై నిషేధం

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య

**సంగారెడ్డి, డిసెంబర్ 12 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, ఎన్నికల నియమావళి ప్రకారం జిల్లాలో రెండవ విడత ఎన్నికలు జరగనున్న మండలాల్లో ఈ రోజు (శుక్రవారం) సాయంత్రం 5:00 గంటల నుండి 'సైలెన్స్ పీరియడ్' అమల్లోకి వస్తుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు.

రెండవ విడత ఎన్నికలు జరుగనున్న ఆందోల్, చౌటకూర్, ఝరాసంగం, కోహిర్, మొగుడంపల్లి, మునిపల్లి, పుల్కల్, రాయికోడ్, వట్పల్లి, జహీరాబాద్ మండలాల్లో 12వ తేదీ సాయంత్రం 5:00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలవుతుందని పేర్కొన్నారు.

మూడవ విడత ఎన్నికలు జరగనున్న కల్హేర్, కంగ్టి, మనూర్, నాగల్ గిద్ద, నారాయణఖేడ్, నిజాంపేట్, సిర్గాపూర్, న్యాల్కల్ మండలాల్లో ఈ నెల 15వ తేదీ సాయంత్రం 5:00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలు పై నిషేధాజ్ఞలు ఉంటాయని తెలిపారు.

ప్రతి విడతకు సంబంధించి 44 గంటల సైలెన్స్ పీరియడ్ తప్పనిసరిగా అమలులో ఉంటుందని, ఈ సమయంలో ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, శబ్ద ప్రచారం, ఎలక్ట్రానిక్, ఇతర మాధ్యమాల ద్వారా ఎన్నికల ప్రచారం పూర్తిగా నిషేధించ బడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, శాంతియుతంగా, నిబంధనలకు లోబడి జరిగేలా ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజాప్రతినిధులు పూర్తిగా సహకరించాలని ఆమె కోరారు.

**ప్రశాంతంగా ముగిసిన తొలి విడత**

**పంచాయితీ ఎన్నికలు**

**సంగారెడ్డి, డిసెంబర్ 12 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** జిల్లాలో తొలి విడతగా నిర్వహించిన గ్రామ పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు.

తొలి విడత పోలింగ్ ముగిసిన నేపథ్యంలో, రెండవ విడత ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు సహకరించిన అధికారులు, ఎన్నికల సిబ్బందికి, పోలీసులు, గ్రామ స్థాయి సిబ్బందికి, ఓటర్లు, మీడియా ప్రతినిధులకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.

# రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నూరు శాతం ఓటింగ్లో ప్రజలు పాల్గొనాలి

## ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రణాళికబద్ధంగా పూర్తి చేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 12: 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 14వ తేదీన జరగనున్న 2వ విడత పోలింగ్ నిర్వహణ కొరకు ఎన్నికల సామాగ్రిని కేటాయించిన ప్రకారం ప్రణాళికాబద్ధంగా పంపిణీ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మెదక్ కేంద్రంలో ఏర్పాటు చేసిన 2వ విడత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడు తూ నూరు శాతం ఓటింగ్ లక్ష్యంగా ప్రజలు ఓటింగ్ లో పాల్గొనాలని తెలిపారు. జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటింగ్, కౌంటింగ్ కొరకు అవసరమైన సామాగ్రి పంపిణీ చేయడంతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 13వ తేదీన అధికారులు నిర్దేశిత సమయానికి తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో రిపోర్టు చేయాలని, ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించేం దుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వెబ్ కాస్టింగ్ ద్వారా సమైక్యగా పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించడం జరుగుతుందని, ఈ నెల 14వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ నిర్భయంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించాలని, అధికారులు, మీడియా ప్రతినిధులు అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతా యుతంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,ఎంపీడీవో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు మీది అభివృద్ధి నాది

## పుట్బాల్ గుర్తుకు ఓటేయండి

## భారీ మెజారిటీతో గెలిపించండి

## మలి పటేల్ మారుతీ



**నారాయణఖేడ్ డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం లోని పిప్రి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలపరిచిన మాలి పటేల్ మారుతి శుక్రవారం ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ పని చేయాల్సిన పనుల గురించి ఓటర్ల కు వివరిస్తు అన్ని రకాల సౌకర్యాలు కలిగిన పనులు చేస్తానన్నారు. ఓటు మీది అభివృద్ధి నాది అని పుట్బాల్ గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించలనికోరారు.

## అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి

## స్వత్రంత్ర అభ్యర్థి గాండ్ల యాదగిరి



**కొల్చారం (ప్రజాజ్యోతి) డిసెంబర్ 10:** కత్తెర గుర్తుకు ఓటెయ్యండి ఒక అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి అంటూ స్వత్రంత్ర సర్పంచ్ అభ్యర్థి గాండ్ల యాదగిరి, మాజీ సర్పంచ్ గడ్డ మీది నర్సిములు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని మూడో విడత ఎన్నికలు జరగనున్న మండలంలో శుక్రవారం పోతం శెట్టి పల్లి ఇంటింటికి తిరుగుతూ ఆప్యాయంగా ఓటర్ల నూ పలకరిస్తూ అవకాశం ఇచ్చి ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఇంటింటి ప్రచారంలో వార్డు సభ్యుల అభ్యర్థులు, నాయకులు పుల బోయిన పోచయ్య, నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్శల్ హెల్త్ కవరేజ్ డే 2025

## ప్రభుత్వ మెడికల్ కాలేజీలో అవగాహనా కార్యక్రమం

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య





**సంగారె సంగారెడ్డి డిసెంబర్ 12 ప్రజా జ్యోతి** యూనివర్శల్ హెల్త్ కవరేజ్ డే 2025ను పురస్కరించుకొని ఈ రోజు సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో అవగాహనా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య ముఖ్య అతిథిగా హాజరై సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి ఆర్థిక భారము లేకుండా నాణ్యమైన వైద్య సేవలు అందేలా యూనివర్శల్ హెల్త్ కవరేజ్ ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఆరోగ్యం ప్రతి పౌరుడి మౌలిక హక్కు అని, ప్రభుత్వ ఆరోగ్య పథకాలు, బీమా పథకాలు, ఎమర్జెన్సీ సేవల గురించి ప్రజలకు అవగాహన పెంచడం ముఖ్యమని వివరించారు.గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ప్రజలు సమానంగా వైద్య సేవలు పొందేలా ప్రభుత్వ చర్యలపై చట్టపరమైన అవగాహన అవసరమని తెలిపారు.తల్లి-శిశు ఆరోగ్యం, వృద్ధుల ఆరోగ్యం, దివ్యాంగులకు ప్రత్యేక వైద్య సేవల ప్రాముఖ్యతను వివరించారు. సమయానికి వైద్య పరీక్షలు చేయించు కోవడం, చిన్న చిన్న వ్యాధులను నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అరోజ్యశ్రీ, ఉచిత పరీక్షలు, 104/108 వంటి ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆసుపత్రుల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్‌ల ద్వారా పేద మరియు అర్హులైన రోగులకు చట్టపరమైన మార్గనిర్దేశం అందిస్తామని పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో సమానత్వం, రోగి గౌరవం, అవగాహన పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యతగా అన్నారు. కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ అధ్యాపకులు, విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ముమ్మర ప్రచారం..

## ఉంగరం గుర్తుకు ఓటు వేసి మరోసారి ఆశీర్వదించండి

## ఇంటింటి ప్రచారం లో అభ్యర్థి కరంట్ రాజగౌడ్



కొల్చారం (ప్రజాజ్యోతి) డిసెంబర్ 11: ఉంగరం గుర్తుకు ఓటెసి అత్యధిక మెజారిటీ తో రెండోసారి ఆశీర్వదించాలని కొల్చారం బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి కరెంటు రాజా గౌడ్, మాజీ సర్పంచ్ కరెంట్ ఉమా రాజా గౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని మూడో విడత ఎన్నికలు జరగనున్న కొల్చారంలో మూడవ రోజు శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ ఆప్యాయంగా పలకరిస్తూ... చేసిన అభివృద్ధి పనులను తెలుపుతూ బి ఆర్ఎస్ పార్టీ తరపున మరోసారి అవకాశం ఇచ్చినందున ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఇంటింటి ప్రచారంలో వార్డు సభ్యుల అభ్యర్థులు ఎర్రోళ్ల శ్రీనివాస్, కోరంపల్లి గోపి, ఎండుగుల అంజనీపుత్ర కృష్ణ, మంగళ సిద్దు, చింతల కృష్ణ, వనమాల శ్రీధర్, సాతెల్లి షేకులు, నీరుడి శివయ్య, వల్లె కిరణ్, గడ్డం యాదగిరి, దుర్గా ప్రసాద్ గౌడ్, ఆశమొల్ల సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్, నింగోళ్ల చెన్నయ్య, చౌరీ గారి చిన్న రాములు, చౌరీ గారి భాస్కర్, పాండ్ర వెంకటేశం, శ్రీనివాస్, లంబాడి శ్రీనివాస్, అర్కెల నాగయ్య, గ్యాస్ కృష్ణ, నేరెళ్ల చంటయ్య, ఆశన్న గారి ఆంజనేయులు, సొసైటీ చైర్మన్ మనోహర్, గుండు లక్ష్మి నారాయణ,దోమకొండ సత్యనారాయణ, బొల్లి శేఖర్, ముత్యం అనిల్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



## కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించండి గ్రామ అభివృద్ధికి సహకరించండి.

### - గ్రామ అభివృద్ధి నా లక్ష్యం
### - నూకల సాయిరాం

మనోహరాబాద్, డిసెంబర్ 12 ( ప్రజా జ్యోతి ) మండలంలోని కొండాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కత్తెర గుర్తుకు ఓటు వేసి నూకల సాయిరాం గెలిపిస్తే గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని సాయిరాం అన్నారు. గ్రామంలో ఎక్కడ అభివృద్ధి జరగలేదు కాబట్టి అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నాను ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు కృషి చేస్తానని సాయిరాం అన్నారు.

## బ్యాట్ గుర్తుకు ఓటు వేస్తే గ్రామం అభివృద్ధి చెందుతుంది..

### - బల్బు బడహీన వర్గాలకు ఆశ జ్యోతిగా ఉంటా
### - నూకల రాము యాదవ్

**మనోహరాబాద్, డిసెంబర్ 12 ( ప్రజా జ్యోతి )**మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో కొండాపూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని నూకల రాము యాదవ్ తెలిపారు. బ్యాట్ గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపిస్తే గ్రామ నాయకునిగా కాకుండా సేవకునిగా ఉంటారని ఆయన అన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన గ్రామానికి నేను గ్రామాన్ని కన్న తల్లి లాగా చూసుకుంటానని రాము యాదవ్ తెలిపారు. బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను శుక్రవారం విజ్ఞప్తి చేశారు.



# సమయపాలన పాటించని డాక్టర్ పై చర్య తీసుకోవాలి

నారాయణఖేడ్ డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా నాగల్గిద్ద మండలం కరస్ గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ వినోద్ కుమార్ వైఖరి మారాలని, సమయపాలన పాటించకుండ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నాడని దీని వల్ల మారుమూల ప్రాంత ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజలు పై అధికారులను వేడుకుంటున్నారు. ఇక్కడి చుట్టూ పక్కన అన్ని గ్రామాల ప్రజలు మరియు అటవీ ప్రాంతంలో ఉన్న తండా వాసులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈవిషయం గురించి ఆయనకు చాల సార్లు గ్రామస్తులు గాని, యువత గాని అడిగితే గర్వాంగా ఏమైనా చేసుకొండి అని తిక్క తిక్క సమాధానం చెపుతున్నారని ప్రజలు తెలుపుతున్నారు. అలాగే వచ్చిన పేషెంట్స్ కి కూడా సరయైన ట్రీట్మెంట్ చేయకుండా



నిర్లక్ష్యంగా ఏదో ఒక ట్యాబ్లేట్, సిరప్ లాంటివి ఇచ్చి ఆయన చాంబర్ లో ఫోన్ మాట్లాడుతూ, తూ తూ మంత్రంగా డ్యూటీ చేయడం జరుగుతుందని, కనీసం రిపోర్టర్ లు పోతే కూడా పట్టించుకోవడం లేదన్నారు. ఈరోజు దాదాపు ముప్పై మంది వరకు పేషెంట్స్ వస్తే ఆయన పదకొండు గంటలకు రావడం జరిగిందన్నారు. ఈవిషయం తెలుసుకున్న గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రాహుల్, గౌతమ్, నిఖిత, రాజు మరియు గ్రామ పెద్దలు నాగప్ప పాటిల్, రవీందర్, ఇతర గ్రామస్తులు వెళ్లి నిలదీయగా సేమ్ మళ్ళీ పైవిధంగానే మాట్లాడటం జరిగింది. అంతే కాకుండా మీ ఊరి వారి గుద్దలో దమ్ముంటే ఇంకా స్టాఫ్ ని తెచ్చుకోండి అని నీఛంగా మాట్లాడి వారికి అవమానం కలిగించిన ఈయను వెంటనే సస్పెండ్ చేసి మా ఊరికి మంచి ఆఫీసర్ ను పంపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని ఎడల ఓట్లు అయినా తరువాత ఊరందరం కలిసి ధర్నా కర్యక్రమం చేపడతామని తెలపారు.

# అధికార పార్టీ అభ్యర్థితోనే అభివృద్ధి సాధ్యం





## -కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తెనుగు సునీత మైపాల్

## -గ్రామాభివృద్ధే లక్ష్యంగా సొంత మేనిఫెస్టోతో సర్పంచ్ ఎన్నికల బరిలో

**అందోలు, డిసెంబర్12, (ప్రజాజ్యోతి):** అధికార పార్టీ అభ్యర్థితోనే మన గ్రామ అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తెనుగు సునీత మహిపాల్ అన్నారు. రెండో విడత ఎన్నికల ప్రచారానికి శుక్రవారం చివరి రోజు కావడంతో అందోలు మండలంలోని కన్సాన్ పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం భారీ ఎత్తున నిర్వహించారు. 200 మందితో గ్రామంలోని వాడ వాడలా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా తనను సర్పంచిగా గెలిపిస్తే చేసే పనుల సొంత మేనిఫెస్టోను గ్రామ ఓటర్లకు వివరిస్తూ తమ గుర్తులను చూపిస్తూ ప్రచారం సాగించారు. గడపగడపకు తిరుగుతూ మీ ఓటు ఉంగరం గుర్తుకే వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. తమ తరపున మెంబర్లుగా పోటీ చేస్తున్న వారందరిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సునీత మహిపాల్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, గ్రామంలో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే గ్రామం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామ ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదిస్తే మంత్రి దామోదర రాజనర్సింహ ఆశీస్సులతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. గత పది సంవత్సరాలలో సాధ్యం కానీ పనులు మన గ్రామంలో ఈ రెండు సంవత్సరాలలో జరిగాయని అన్నారు. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, గ్రామానికి తారు రోడ్డు వంటి ఏళ్ల తరబడి నిరీక్షణలో ఉన్న పనులు ఈ రెండు సంవత్సరాలలో పూర్తయ్యాయన్నారు. తనను సర్పంచ్ గా గెలిపించిన వెంటనే గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తానన్నారు. పంట పొలాలకు వెళ్లే మార్గాల్లో మెటల్ రోడ్ల నిర్మాణం, గ్రామంలో మంచినీటి కొరత లేకుండా చూడడం, అవసరమైన చోట్ల సిసి రోడ్లు వేయించడం, చౌరస్తాల వద్ద ఐమాస్ లైట్ల ఏర్పాటు, గ్రామ ఆడబిడ్డ పెళ్లికి పట్టుచీరతో పాటు రూ.6116 కానుక, ఆడపిల్ల సంతానం పుడితే తల్లిదండ్రుల ఖాతాల్లో రూ.3000 జమ, దురదృష్టవశాత్తు ఎవరైనా చనిపోతే అంత్యక్రియలకు ఆర్థిక సహాయం, గ్రామంలో విద్యార్థుల కోసం గ్రంథాలయ ఏర్పాటుకు కృషి, క్రీడాకారులకు ప్రోత్సాహం వంటి పనులతో పాటు మంత్రి ఆశీస్సులతో గ్రామానికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు.

**స్థానికంగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా**

తెలుగు సునీత మహిపాల్ గ్రామంలో పరిచయమే అక్కరలేని వ్యక్తిగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేస్తానని గ్రామ ప్రజల కష్టసుఖాల్లో అండదండగా నిలబడతానని అన్నారు. ఎవరికి ఏ ఇబ్బంది ఉన్నా చెప్పిన వెంటనే స్పందించే గుణం తన నైజం అని అన్నారు. గ్రామ ప్రజల మంచి చెడుల్లో తోడుంటూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తెలుగు సునీత మైపాల్ కే తమ అమూల్యమైన ఓటును వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ఓటర్లను కోరారు.




## పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లపై చర్యలు

**సిర్గాపూర్ డిసెంబర్ 12(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం, మండల పరిధిలోని పోలింగ్ బూతుల్లో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేపడుతున్నారు. మండలంలోని 28 గ్రామపంచాయతీలకు గాను 7 జీపీలు ఏకగ్రీవం కావడంతో మిగతా 21 జీపీల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో మొత్తం 161 వార్డు స్థానాలకు 161 పోలింగ్ బూతుల్లో ఎన్నికలు జరుగుతాయి. ఈ మేరకు పోలింగ్ కేంద్రాల్లో సంబంధిత పంచాయతీ కార్యదర్శులు పెయింట్ బూతు నంబర్లను గోడలపై రాయించారు. వసతులపై ఏర్పాట్లు చేస్తున్నారు.

## విద్యార్థి దశనుండే చట్టాలపై అవగాహన ముఖ్యం: జడ్జ్

నర్సాపూర్ (ప్రజాజ్యోతి) విద్యార్థి దశ నుండే చట్టాల పైన ప్రతి ఒక్కరు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని




న్యాయమూర్తి హేమలత పేర్కొన్నారు. శుక్రవారం యూనివర్సల్ హెల్త్ కవరేజ్ సాంఘిక సంక్షేమ దినోత్సవం పురస్కరించుకుని, మెదక్ జిల్లా న్యాయ సేవధికార సంస్థ ఆదేశాల మేరకు మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో నర్సాపూర్ బాలికల వసతి గృహంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా న్యాయమూర్తి హాజరయ్యి మాట్లాడారు.. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ శ్రేష్టమైన పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగించాలని ఉద్బోధించారు. విద్యార్థిని విద్యార్థులు గ్రామీణ ప్రాంతంలో ఆర్థిక భారం లేకుండా నాణ్యమైన వైద్య సేవలు పొందేందుకు యూనివర్సల్ హెల్త్ కవరేజ్ ఎంతో అవసరమని జడ్జ్ తెలిపారు. ఆరోగ్యం ప్రతి పౌరుడి మౌలిక హక్కు, ప్రజలకు ఆరోగ్యశ్రీ, ఉచిత పరీక్షలు, 104/108 వంటి ప్రభుత్వ ఆరోగ్య పథకాల గురించి అందరికీ అవగాహన ఉండాలన్నారు. హాస్టల్ వార్డెన్ నరసమ్మ, విద్యార్థిని విద్యార్థులు, లీగల్ సర్వీసు సిబ్బంది, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



# బీసీలకు చట్టసభలలో విద్యా ఉద్యోగాలలో రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

## సంగారెడ్డి జిల్లా బిసి జేపసీ చైర్మన్ ప్రభు గౌడ్



**సంగారెడ్డి , డిసెంబర్ 13 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** బీసీలకు చట్టసభలలో విద్యా ఉద్యోగాలలో రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి న్యూ ఢిల్లీ వెళ్ళిన సంగారెడ్డి జిల్లా బిసి జేఏసీ చైర్మన్ ప్రభు గౌడ్ వైస్ చైర్మన్ గోకుల్ కృష్ణ కన్వీనర్ పట్లోళ్ల మల్లికార్జున పాటిల్ కో-కన్వీనర్ సుధాకర్ గౌడ్ మరియు తెలంగాణ ప్రాంతానికి చెందిన ఇతర జిల్లా బీసీ నాయకులు మరియు రాష్ట్ర నాయకులు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాజ్యసభ సభ్యులు శ్రీ ఆర్ కృష్ణయ్య గారి ఆధ్వర్యంలో తెలంగాణ భవన్ లోని అంబేద్కర్ ఎడిటోరియంలో జరిగిన సమావేశంలో జరిగిన సమావేశంలో ప్రభు గౌడ్ గారు మాట్లాడుతూ బీసీలకు రాజ్యాంగబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టి తొందరగా పాస్ చేయాలని కోరారు మరియు ఈ బిల్లు పార్లమెంట్లో ప్రవేశ పట్టడానికి రాజ్యసభ సభ్యులు మరియు లోకసభ సభ్యులను కలిసి వారితో మాట్లాడి ఈ బిల్లును తొందరగా పార్లమెంట్లో ప్రవేశపెట్టి పాస్ చేయించాలని కోరారుఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా వాసి ఈశ్వర చారి గారికి నివాళులర్పిస్తూ మా సంగారెడ్డి జిల్లాలో ఈశ్వర చారిగారి విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు. మరియు ప్రభుత్వ పరంగా కోటి రూపాయలు ఇవ్వాలని వారి ఇంటిలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు ఇకపై బీసీ రిజర్వేషన్ల గురించి ఎవరు ఎలాంటి ప్రాణ త్యాగాలు చేయకూడదనివేదిక ద్వారా కోరారు ఈసమావేశంలో పార్లమెంట్ సభ్యులు శ్రీ బీరం మస్తాన్ రావు కర్నూలు ఎంపీ గారు నాగరాజు అంబికా కృష్ణ గారు అనంతపురం ఎంపీ గారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకుల్ కృష్ణ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల మల్లికార్జున పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ గౌడ్ జాతీయ బీసీ సంఘం ఉపాధ్యక్షురాలు అనురాధ గౌడ్ మహిళా కమిటీ అధ్యక్షురాలు పద్మ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు నీలం వెంకటేష్ సమైక్య అధ్యక్షుడు అనంతయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి






## ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.పావని

## ప్రభుత్వ సహాయం న్యాయవాది సుధాకర్

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** చెడు వ్యసనాలకు బానిసలైతే ప్రాణాంతకరమైన వ్యాధులకు గురై, అనేక కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా నష్టపోయి రోడ్డున పడే ప్రమాదం నెలకొంటుందని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటిడెంట్ డా పావని, ప్రభుత్వ సహాయ న్యాయవాది సుధాకర్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో 'సార్వత్రిక ఆరోగ్య దినోత్సవం' నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూపరింటిడెంట్ పావని, ప్రభుత్వ సహాయ న్యాయవాది సుధాకర్ మరియు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ న్యాయవాదులు స్వరూప రాణి, మధు శర్మ, శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ నిత్యజీవితంలో శ్రేష్టమైన పౌరుషకాహారాన్ని తీసుకోవాలి సూచించారు. నిత్యం తీసుకునే ఆహారంలో కల్తీ లేనివిగా ఉండేలా చూసుకోవడం ద్వారా శారీరక ఆరోగ్యాన్ని కాపాడు కోగలమని ఉద్ఘటించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, కల్తీ లేని ఆహారాన్ని తీసుకొని తమ ప్రాణాలను రక్షించుకుంటూ ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి ఆర్ఎంఓ రాజేష్, డాక్టర్ జయప్రకాష్, న్యాయవాదులు, వైద్య సిబ్బంది, లీగల్ సర్వీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత విమర్శలు, విద్వేష వ్యాఖ్యలు నిషేధం: ఎస్ఐ మహేష్

సిర్గాపూర్ డిసెంబర్ 12(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని పోచపూర్ గ్రామంలో శుక్రవారం ఎస్ఐ మహేష్ ప్రజలకు, అభ్యర్థులకు పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై అవగాహన కల్పించారు. ఎన్నికల్లో వ్యక్తిగత విమర్శలు, కుల-మత వివక్షతను ప్రదర్శించడం పూర్తిగా చేయరాదని ఆయన హెచ్చరించారు. అలాగే, గ్రామంలోని కిరాణా షాపుల్లో మద్యం విక్రయం పూర్తిగా నిషేధమని, ఈ నిబంధనను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

